# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 24-01-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-01-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-01-25 | 2023-01-26 | 2023-01-27 | 2023-01-28 | 2023-01-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.5 | 29.7 | 30.0 | 29.8 | 29.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.5 | 18.1 | 17.8 | 17.2 | 16.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 92 | 89 | 88 | 86 | 87 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 67 | 65 | 59 | 57 | 56 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 6.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 70 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 2 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా • పొగాకు లద్దె పురుగు గ్రుడ్డు మరియు లార్వా దశలను ఏరి నాశనం చేయాలి. • ఎకరాకు 4 ఫిరోమోన్ ఎరల చొ.న. పొలంలో అక్కడక్కడా వుంచి పురుగు ఉధృతిని గమనించాలి. • పొలంలో ఎకరాకు 20 చొ.న. పక్షి స్థావరాలను ఏర్పరచాలి. • ఎన్.పి.వి. ద్రావణాన్ని ఎకరాకు 200 ఎల్.ఇ. చొ.న పంట పై పిచికారి చేయాలి. • పురుగు ఉధృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా. లీ. నీటికి (లేక) నొవల్యురాన్ 1 గ్రా. లీ. నీటికి లేక ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడుత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణగా జింకు సల్ఫేట్ 2 గ్రా./లీ. నీటికి చొ.న. 10 గ్రా. యూరియాతో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జాలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. ప్రస్తుతం ఆలస్యంగా మామిడిలో పూత మొదలవుతున్న చోట మల్టీ-కె 10 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |